# సీఎం సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- నగరంలో సీఎం సభ సన్నాహక సమావేశం
- హాజరైన ఎంపీలు నామా, వద్దిరాజు, ఎమ్మెల్యే కందాళ, ఎమ్మెల్సీ తాతా మధు, జడ్పీ చైర్మన్ లింగాల తదితరులు

ఖమ్మం, అక్టోబర్ 28 : వచ్చే సాధారణ ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ నవంబర్ 5వ తేదీన ఖమ్మం నగరంలో సీఎం కేసీఆర్ నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని, కనీవినీ ఎరుగని రీతిలో జన సమీకరణ చేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్, మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం నగరంలోని తెలంగాణభవన్‌లో కార్పొరేటర్లు, ముఖ్యనాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. సభకు లక్ష మందికి తగ్గకుండా ప్రజలను తరలించాలన్నారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న సభ కనుక మిగతా నియోజకర్గాలపై ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి డివిజన్ నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని సూచించారు. సభ పూర్తయ్యే వరకు ప్రజలు సభ నుంచి వెళ్లకుండా కార్యకర్తలు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లను అందించాలని కోరారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటును ప్రతిష్ఠాత్మకంగా భావించి ప్రచారం చేయాలని సూచించారు. కార్పొరేటర్ నుంచి బూత్‌కమిటీల ప్రతినిధులంతా సమన్వయంతో వ్యవహరిస్తూ ఓటర్లను తరుచుగా కలుస్తూ ఉండాలన్నారు. ఈక్రమంలో ఖమ్మం అభివృద్ధికి సీఎం కేసీఆర్ అందించిన సహకారాన్ని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎవరైతే లబ్ధి పొందారో వారిని కలుసుకుని మద్దతు కోరాలన్నారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఖమ్మాన్ని సుందరీకరించిన తీరును అందరికీ అర్థమయ్యేలా చెపుతూనే బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత నాలుగేండ్ల క్రితం ఖమ్మానికి, ఇప్పుడున్న నగరానికి వ్యత్యాసం ఏమిటో తెలియజేయగలిగితే ఒక్క ఓటు కూడా వేరే పార్టీకి పడే అవకాశం ఉండదని వ్యాఖ్యానించారు. డివిజన్లలో పార్టీపై అభిమానం ఉండికూడా ఏదైనా కారణం చేత బయటికిరాని సానుభూతిపరులను, క్రియాశీల నాయకులను గుర్తించి పకడ్బందీగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పువ్వాడ అజయ్ గెలుపు ఎన్నడో ఖాయమైందని ఎన్నికలు పూర్తయ్యేంత వరకు కార్పొరేటర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాయమాటలతో కాంగ్రెస్ ముందుకు రాబోతున్నదని, దాని తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ అని, ప్రతిఒక్కరికీ మంచి భవిష్యత్ ఉంటుందన్న నిజాన్ని మదిలో పెట్టుకుని ప్రతిఒక్కరూ పార్టీకోసం పనిచేయాలన్నారు. సభ విజయవంతానికి ఎవరికి వారు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. రఘునాథపాలెం మండలంలోని అన్ని గ్రామాల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చేలా చూడాలన్నారు. సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఆర్‌జేసీ కృష్ణ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, పగడాల నాగరాజు, నాయకులు తోట రామారావు, జానీ, శీలంశెట్టి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు.. అభివృద్ధికి మలుపు

**బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే ప్రజాసంక్షేమం**

**ఎన్నికల్లో గెలిపించండి.. కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**పార్టీ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు**



కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న లింగాల కమల్‌రాజు

మధిరటౌన్, అక్టోబర్ 28: కారు గుర్తుకు ఓటు.. అభివృద్ధికి మలుపు అని బీఆర్ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమలరాజు అన్నారు. శనివారం ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ హయాంలోనే మధిర పట్టణ అభివృద్ధి సాధ్యమైందన్నారు. తన చొరవతోనే 100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్‌బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పార్కులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇప్పటికీ రూ.30 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటేసి ఆశీర్వదించాలన్నారు. ఎన్నికల గెలిచిన తర్వాత మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లపోతుల వెంకటేశ్వరరావు, బిక్కి కృష్ణప్రసాద్, కరివేద సుధాకర్, డోకుపర్తి సత్యంబాబు, వై.వి.అప్పారావు, దుర్గాప్రసాద్, కృష్ణ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలం.. బలగం కార్యకర్తలే

- ఇంటింటికీ సంక్షమ పథకాలు వెళ్లాలి..
- ఎన్నికల్లో మదన్‌లాల్‌ను గెలిపించుకోవాలి
- పార్టీ లోక్‌సభా పక్షనేత, ఎంపీ నామా నాగేశ్వరరావు
- కలిసి కట్టుగా పనిచేద్దాం: పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్‌లాల్
- వైరా పట్టణంలో బూత్‌కమిటీ సభ్యుల సమావేశం

వైరా టౌన్, అక్టోబర్ 28: బీఆర్ఎస్‌కు బలం.. బలగం కార్యకర్తలేనని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. వైరా పట్టణంలో శనివారం నిర్వహించిన పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎలాంటి తారతమ్యాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని, రైతుబంధు, దళితబందు లాంటి పథకాలు నిలిచిపోతాయని, ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, ఏఎంసీ చైర్మన్ మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు లాల్‌మహ్మద్, ఎంపీపీ వేల్పుల పావని, జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు విశ్వేశ్వరరావు, ధనేకుల వేణు, చల్లగుండ్ల నాగేశ్వరరావు, మాదినేని సునీత ప్రసాద్, తడికమళ్ల నాగేశ్వరరావు, దారెల్లి పవిత్రకుమారి, డాక్టర్ కోటయ్య, కృష్ణమూర్తి, కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, సింహాద్రి, బోయినపల్లి కృష్ణమూర్తి, మాదినేని ప్రసాద్, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, మిట్టపల్లి సత్యంబాబు, ఏనుగు కృష్ణ, సక్కు భాయి, బీబాసాహెబ్, అప్పం సురేశ్ పాల్గొన్నారు.



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

# ప్రజాఆశీర్వాద సభాస్థలం పరిశీలన

ఇల్లెందు, అక్టోబర్ 28: బొజ్జాయిగూడెం నుంచి మోదుగులగూడెం వెళ్లే మార్గంలోని ఖాళీస్థలంలో వచ్చే నెల 1న సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ జరుగనున్న సంగతి తెలిసిందే. సభాస్థలాన్ని శనివారం రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ ఇల్లెందు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి వద్దిరాజు రవిచంద్ర పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై నిర్వాహకులకు సూచనలు సలహాలిచ్చారు.

# 5న సీఎం సభను సక్సెస్ చేయాలి

## బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు



మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

పాల్వంచ, అక్టోబర్ 28: జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో వచ్చే నెల 5న జరిగే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కోరారు. పాత పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో శనివారం ఆయనతో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తన ప్రభుత్వం చేసిన, ఇక ముందు చేయనున్న అభివృద్ధి పనుల గురించి ఈ సభలో వివరిస్తారని అన్నారు. ఎన్నికల పరచారంలో భాగంగా జరిగే ఈ సభకు నియోజకవర్గానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సుమారు రెండున్నర గంటల పాటు ఆయన చర్చించి పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని అన్నారు. ఇందుకు చురుగ్గా ఉండే వలంటీర్లను నియమించాలని, వాహనాలు సకాలంలో సభాస్థలికి చేరుకునేలా, ట్రాఫిక్ జామ్ చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, సర్దార్ పుటంపురుషోత్తంరావు, బత్తినీడి ఆది విష్ణుమూర్తి, నాయకులు కాసుల వెంకట్, కిలారి నాగేశ్వరరావు, జేవీఎస్ చౌదరి, బత్తుల వీరయ్య, కొత్వాల శ్రీనివాసరావు, మండే వీరహన్మంతరావు, ఎంఏ రజాక్, బీమా శ్రీధర్, రాంబాబు, బరపటి వాసు, రావి రాంబాబు, కంభంపాటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616